రెండు మాటలలోనైనా బాబా ప్రేమ యొక్క శ్రేష్ఠ కామనలు సదా నిండి ఉంటాయి. రెండు మాటలు అయినా ఎగురుతూ వెళ్ళండి అని చెప్తాయి.ఆ మాటల్లో కూడా ప్రేమ సాగరం నిండి ఉంది. బాబా నన్నే ఎక్కువ ప్రేమిస్తారు అని ఎవరు అనడానికి సరిపోరు. ఒకవేళ ఎవరైనా అంటే నన్ను మీకంటే ఎక్కువ ప్రేమిస్తారు అని చెప్పండి. బాబా కూడా నిజంగా అలాగే ప్రేమిస్తారు కూడా, ఏదో మామూలుగా చెప్పటం లేదు. ఏదో మీ మనస్సుని సంతోషం పెట్టడానికి చెప్పటం లేదు. ఎందుకంటే బాబాకి తెలుసు – ఎంతగానో భ్రమించి, అలసిపోయి, అలజడి అయిపోయారు అటువంటి వారు మరలా 5000 సంవత్సరాల తర్వాత కలిసారు. బాబా వెతికి వెతికి పట్టుకున్నారు. ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర అన్ని వైపుల నుండి పట్టుకున్నారు. ఇలా వెతికి తీసుకువచ్చినవారిపై ఎంత ప్రేమ ఉంటుంది! ప్రేమ లేకపోతే వెతకనే వెతకరు. అంతే కాదు, సాగరుని దగ్గర ప్రేమ లోటా ఏమిటి? ప్రతి ఒక్క బిడ్డకి ఎంత మనస్ఫూర్వకమైన ప్రేమ ఉందో మనోభిరామునికే తెలుసు. ఏమైనా కానీ ప్రేమలో అందరు పాస్ అయిపోయారు. బాబాపై ప్రేమ విషయంలో అయితే సర్టిఫికెట్ బాబా ఎప్పుడో ఇచ్చేశారు. మంచిది.

**నలువైపుల అతి స్నేహభరిత మనస్సు యొక్క పాట పాడే మనోభిరాముని యొక్క ప్రియమైన పిల్లలకు, సదా ప్రతి కర్మ ద్వారా తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలుగా అయ్యేవారికి, సదా ప్రతి మాట ద్వారా బాబాతో సంబంధం జోడించేవారికి, సదా స్వయం యొక్క ఆత్మికదృష్టి ద్వారా ఆత్మలకు బాబా యొక్క అనుభూతి చేయించేవారికి, ఇలా బాబాని ప్రత్యక్షం చేసేవారికి, బాబా యొక్క హృదయసింహాసనాన్ని జయించి మాయను, విశ్వాన్ని జయించే పిల్లలకు మనోభిరాముడైన బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సర్వశ్రేష్ఠ సితార సఫలతాసితార......27-3-88

**పిల్లలందరినీ సంతోషపరిచేవారు, జ్ఞానసూర్యుడు మరియు జ్ఞానచంద్రుడు అయిన బాప్‌దాదా తన యొక్క అదృష్ట మరియు ప్రియమైన జ్ఞానసితారలతో మాట్లాడుతున్నారు:–**

ఈరోజు జ్ఞానసూర్యుడు మరియు జ్ఞానచంద్రుడు అలౌకిక నక్షత్ర మండలాన్ని చూస్తున్నారు. ఇది అలౌకికమైన, విచిత్ర నక్షత్రమండలం. దీని యొక్క విశేషత కేవలం బాబా మరియు బ్రాహ్మణపిల్లలకే తెలుసు.ప్రతి ఒక్క సితార తన యొక్క మెరుపుతో ఈ విశ్వానికి వెలుగునిస్తుంది. బాప్‌దాదా ప్రతి ఒక్క సితార యొక్క విశేషతను చూస్తున్నారు. కొందరు శ్రేష్ఠభాగ్యవాన్ అదృష్టసితారలు, కొందరు బాబాకి సమీపసితారలు, మరి కొందరు దూరంగా ఉండే సితారలు. అందరూ సితారలే కానీ భిన్నభిన్న విశేషతల కారణంగా సేవలో లేదా స్వప్రాప్తిలో వేర్వేరు ఫల ప్రాప్తిని అనుభవం చేసుకుంటున్నారు. కొందరు శ్రమ చేసే సితారలు.అది కొంచెమైనా, ఎక్కువైనా కానీ ఎంతో కొంత శ్రమ చేసిన తర్వాతే ఫలప్రాప్తిని అనుభవం చేసుకుంటారు. కొందరు సదా కర్మకి ముందే సఫలత మా జన్మసిద్ధ అధికారం అని అనుభవం చేసుకుంటున్నారు.ఈ నిశ్చయం మరియు నషాతో కర్మ చేయటం వలన కర్మలో సఫలత సహజంగా అనుభవం చేసుకుంటున్నారు.

Created by Universal Document Converter

అటువంటి వారినే సఫలతాసితార అని అంటారు. అన్నింటికంటే శ్రేష్ఠమైనది – సఫలతాసితార. ఎందుకంటే సఫలతాసితార సదా జ్ఞానసూర్యుడు మరియు జ్ఞానచంద్రుని కి సమీపంగా ఉంటుంది. అందువలన శక్తిశాలిగా మరియు సఫలతకు అధికారిగా ఉంటారు. కొందరు శక్తిశాలులే కానీ సదా శక్తిశాలి కాదు. అందువలన సదా ఒకేలాంటి మెరుపు వారికి ఉండదు. భిన్న భిన్న సితారల యొక్క మెరుపు చాలా ప్రియంగా అనిపిస్తుంది. సేవ అయితే సితారలందరూ చేస్తారు కానీ సమీపసితారలు ఇతరులను కూడా సూర్యునికి మరియు చంద్రునికి సమీపంగా తీసుకువచ్చే సేవాధారిగా అవుతారు. ఇప్పుడు ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి – నేను ఎటువంటి సితారను? ప్రియసితారా? అదృష్టసితారా? సదా శక్తిశాలియేనా? శ్రమను అనుభవం చేసుకునేవారా? లేక సఫలతాసితారలేనా? జ్ఞానసూర్యుడైన బాబా సితారలందరికీ బేహద్‌శక్తిని లేదా ప్రకాశాన్ని ఇస్తారు కానీ కొందరు సమీపం మరియు దూరం కారణంగా తేడా వచ్చేస్తుంది. ఎంత సమీప సంబంధం ఉంటుందో అంత ప్రకాశం మరియు శక్తి విశేషంగా ఉంటాయి. ఎందుకంటే సమీప సితారల లక్ష్యమే సమానంగా అవ్వటం.

అందువలన బాప్‌దాదా సితారలందరికీ చేసే సైగ ఏమిటంటే ప్రియమైన మరియు అదృష్టసితారగా అయితే అందరూ అయ్యారు కానీ ఇప్పుడు మిమ్మల్ని మీరు చూసుకోండి, సదా సమీపంగా, సదా సఫలతను అనుభవం చేసుకునే సఫలతా సితారగా ఎంత వరకు అయ్యాను? అని. ఇప్పుడు రాలిపోయే సితారగా కాకూడదు, తోకచుక్కగా కూడా కాకూడదు. తోకచుక్క అని ఎవరిని అంటారంటే వారు సదా అనేకసార్లు స్వయంతో, బాబాతో లేదా నిమిత్తమైన ఆత్మలతో ఇది ఎందుకు? ఇది ఏమిటి? ఇది ఎలా?.... అని అడుగుతూను ఉంటారు. మాటిమాటికి ప్రశ్నలు అడిగేవారే తోకచుక్కలు. ఇటువంటి వారైతే కాదు కదా? సఫలతా సితారల ప్రతి కర్మలో సఫలత ఇమిడి ఉంటుంది.అటువంటి సితారలు సదా బాబాకి సమీపంగా అంటే బాబాతో పాటు ఉంటారు. విశేషతలు విన్నారా? ఇప్పుడు ఈ విశేషతలను స్వయంలో ధారణ చేసి సదా సఫలతా సితారగా అవ్వండి. ఏవిధంగా అవ్వాలో అర్థమైందా? అదృష్ట మరియు ప్రియ సితారతో పాటు సదా సఫలత యొక్క శ్రేష్ఠతను అనుభవం చేసుకోండి.

ఈరోజు అందరినీ కలుసుకోవాలి. బాప్‌దాదా ఈరోజు విశేషంగా కలుసుకోవటానికే వచ్చారు. అందరి లక్ష్యం ఇదే కదా – కలుసుకోవాలి అని. కానీ పిల్లల యొక్క అలను చూసి బాబా పిల్లలందరినీ సంతోషపరచాల్సి ఉంటుంది. ఎందుకంటే పిల్లల సంతోషమే బాబా సంతోషం. ఈరోజుల్లో అందరికీ ప్రత్యేకంగా కలుసుకోవాలని అనిపిస్తుంది అందువలన సాగరుడు కూడా ఆ అలలోకి రావల్సి వస్తుంది. ఈ సీజన్ యొక్క అల ఇది. అందువలన రథానికి కూడా విశేషశక్తినిచ్చి నడిపిస్తున్నాను. మంచిది.

**నలువైపుల ఉన్న అలౌకిక నక్షత్రమండలంలోని అలౌకిక సితారలకు, సదా విశ్వానికి** వెలుగునిచ్చి అంధకారాన్ని తొలగించే మెరిసే సితారలకు, సదా బాబాకి సమీపంగా ఉండే సఫలతా సితారలకు, అనేకాత్మల భాగ్యరేఖను పరివర్తన చేసే భాగ్యవాన్ సితారలకు, జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter